ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 30-03-2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లలో పర్యటిస్తారు.
2. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు బీహార్ లో 800 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు.
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తమ మనసులోని ఆలోచనలను ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం ఈ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.
4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు ముంబై ఇండియన్స్ జట్టును 36 పరుగుల తేడాతో ఓడించింది.

-----------------

**PM - MAHARASHTRA/CHHATTISGARH VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లలో పర్యటిస్తారు. మోదీ ఈ ఉదయం నాగ్‌పూర్‌కు వెళతారు. స్మృతి మందిర్‌లో దర్శనం చేసుకుని, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవ్ హెడ్గేవార్, గురూజీగా ప్రసిద్ధి చెందిన మాధవరావు గోల్వాల్కర్‌లకు నివాళులర్పిస్తారు. ఆ తర్వాత ప్రధానమంత్రి దీక్షభూమిని సందర్శించి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు

నివాళులర్పిస్తారు. ఉదయం 10 గంటలకు నాగ్‌పూర్‌లోని మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్‌కు శంకుస్థాపన చేసి, బహిరంగ సభలో ప్రసంగిస్తారు. నాగ్‌పూర్‌లోని సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్‌లో యుఏవిల కోసం LMT రేంజ్, రన్‌వే ను కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఈ మధ్యాహ్నం మూడున్నర గంటలకు మోదీ ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌కు వెళతారు. 33 వేల 700 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను శంకుస్థాపన చేసి, జాతికి అంకితం చేస్తారు. అనంతరం జరిగే బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తారు. విద్యా మౌలిక సదుపాయాలకు ప్రోత్సాహకంగా, ప్రధానమంత్రి ఛత్తీస్‌గఢ్‌లోని 29 జిల్లాల్లో 130 PM SHRI పాఠశాలలను జాతికి అంకితం చేస్తారు. అందరికీ గృహనిర్మాణం అనే దార్శనికతను సాకారం చేస్తూ, ప్రధాన మంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన - (PMAY-G) కింద 3 లక్షల గృహాలను ప్రారంభిస్తారు.

**NSD**

-----------------------

**REV. EVE BIHAR AMIT SHAH**

ఇంటర్నేషనల్ ఇయర్స్ కోఆపరేటివ్స్ లో భాగంగా పాట్నాలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సహకార సదస్సుకు హాజరయ్యేందుకు హోంమంత్రి అమిత్ షా నిన్న పాట్నాకు చేరుకున్నారు. మొదట లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ఎన్నికైన ప్రతినిధులతో అమిత్ షా సమావేమయ్యారు. ఈ రోజు జేడీ(యూ) అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తో సహా ఎన్డీఏ నాయకులతో కూడా అమిత్ షా సమావేశమవుతారు. 800 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు.

**NSD**

----------------------

**RIJIJU-SKILL DEVELOPMENT**

కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజీజు ఢిల్లీలో ప్రధాన మంత్రి వికాస్ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. వేలాది యువకులకు నైపుణ్య రంగంలో శిక్షణ ఇచ్చి సాధికారత కల్పించేందుకు ఉద్దేశించిన ఈ కార్యక్రమాన్ని సిక్కు గురుద్వార్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటైంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి విలేకరులతో మాట్లాడుతూ, 31 వేల 600 మంది యువతీయువకులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారని చెప్పారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ- డాటా సైన్స్ 5 జి టెలికమ్యూనికేషన్స్ , ఏఆర్-వీర్, గ్రాఫిక్ డిజైన్స్, సౌరశక్తి పీవీలను అమర్చడం లాంటి వాటిలో శిక్షణ ఇస్తారని వివరించారు. వంద కోట్ల రూపాయల బడ్జెట్ తో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.

**------------ బైట్ కిరణ్ రిజిజు ------------**

**NSD**

----------------------

**MODI VISIT - SRI LANKA**

వచ్చే నెల 4, 5, 6 తేదీల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ శ్రీలంకలో పర్యటించనున్నారు. నిన్న జరిగిన ఒక కార్యక్రమంలో శ్రీలంక విదేశీ వ్యవహారాల మంత్రి అరుణ్ హేమచంద్ర ప్రసంగిస్తూ భారత ప్రధానమంత్రిని స్వాగతించేందుకు

శ్రీలంక ప్రజలు ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో భారతదేశం ఎంతో ప్రగతి సాధించి అంతర్జాతీయ వేదికలపై ప్రముఖ పాత్ర పోషిస్తోందని మంత్రి వ్యాఖ్యానించారు.

**NSD**

-----------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి..

-------------------

**PREZ- FESTIVAL GREETINGS**

ఈ రోజు ఉగాది, చైత్ర శుక్లాది, గుడిపడ్వా, చెటీ చాంద్, నవ్ రేహ్, సజీబు, చెరావోబా పండగల సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. వసంత రుతువు ఆగమనానికి, నూతన సంవత్సర ప్రారంభానికి సూచకంగా ఈ పండగలను జరుపుకోవడం భారతీయ సంప్రదాయమని పేర్కొన్నారు. కొత్త పంటలను అందించిన ప్రకృతికి ధన్యవాదాలు తెలిపే సందర్భమని, పండగల నేపథ్యంలో ప్రజల మధ్య సౌభ్రాతృత్వం పెంపొందాలని ముర్ము ఆకాంక్షించారు.

**NSD**

-----------------------

**MAN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తమ మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం ఈ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 120వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని ఈ రోజు రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

-----------------------

**PREZ. NGT CONF**

పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన, క్రియాశీలత్వం, సామూహిక సహకారాలతో మాత్రమే మన ప్రకృతిని కాపాడుకోగలుగుతామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. నిన్న న్యూఢిల్లీ విజ్ఞాన భవన్ లో ప్రారంభమైన 2025 నేషనల్ కాన్ఫరెన్స్ అన్ ఎన్విరామెంట్ రెండు రోజుల సదస్సును రాష్ట్రపతి ప్రారంభించారు. భవిష్యత్తు తరాలకు పరిశుభ్రమైన పర్యావరణాన్ని అప్పగించే గురుతర బాధ్యత మనమీద ఉందని అన్నారు.

**సౌంట్ బైట్ ... ముర్ము**

**NSD**

-----------------------

**CHHATTISGARH MAOISTS KILLED**

ఛత్తీస్ గడ్ సుక్మా జిల్లా బస్తర్ డివిజన్ లో నిన్న భద్రతా దళాలకు, నక్సలైట్లకు మధ్య జరిగిన కాల్పుల్లో 11 మంది మహిళా మావోయిస్టులతో సహా మొత్తం 17 మంది చనిపోయారు. జిల్లా రిజర్వ్ గార్డ్ కు చెందిన నలుగురు జవాన్లు గాయపడ్డారు. కేర్ల పాల్ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం ఉన్నట్లు సమాచారం అందుకున్న భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టారు. CRPF, జిల్లా రిజర్వ్ గార్డులతో కూడిన సంయుక్త బృందం గాలింపులో పాల్గొన్నాయి. ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి విజయ్ శర్మ మాట్లాడుతూ.. ఈ ఏడాది 85 రోజుల్లో వివిధ ఎన్‌కౌంటర్లలో 133 మంది మావోయిస్టులు హతమయ్యారని చెప్పారు.

**----------- బైట్ విజయ్ శర్మ --------------**

**NSD**

-----------------------

**IMD WEATHER**

దేశ వాయువ్య ప్రాంతంలో ఈరోజు నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు గరిష్ట ఉష్ణోగ్రత 4 నుండి 6 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. రానున్న ఐదు రోజుల్లో తూర్పు, ద్వీపకల్పంలో గరిష్ట ఉష్ణోగ్రతలలో మార్పు ఉండదని ఆ శాఖ పేర్కొంది. పశ్చిమ బెంగాల్, ఒడిశాలో ఈరోజు వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఎక్కువసేపు ఎండలో పనులు చేసే వారిలో వేడి అనారోగ్య లక్షణాలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.

NSD

-----------------------

**IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు ముంబై ఇండియన్స్ జట్టును 36 పరుగుల తేడాతో ఓడించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 196 పరుగులు చేసింది. ముంబై తరఫున హార్దిక్ పాండ్యా 2 వికెట్లు పడగొట్టారు. ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 160 పరుగులు మాత్రమే చేయగలిగింది. గుజరాత్ తరఫున మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

NSD

-----------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి ఈ మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

---------------------------

**SHUKLA::JAIRAJ MP-I**
**30.03.2025**
**PM - MAHARASHTRA/CHHATTISGARH VISIT**

Prime Minister Narendra Modi will visit Maharashtra and Chhattisgarh today. In Maharashtra, Mr Modi will travel to Nagpur this morning. He will undertake Darshan at Smruti Mandir and pay homage to the founding fathers of Rashtriya Swayamsevak Sangh Dr Keshav Hedgewar and Madhavrao Golwalkar, popularly known as Guruji. Thereafter, Prime Minister will visit Deekshabhoomi and pay homage to Dr. B. R. Ambedkar.

At around 10 AM, Mr Modi will lay the foundation stone of Madhav Netralaya Premium Centre at Nagpur and address a public meeting. Prime Minister will also inaugurate the Loitering Munition Testing Range and Runway facility for UAVs at Solar Defence and Aerospace Limited in Nagpur.

Prime Minister will travel to Bilaspur in Chhattisgarh at around 3:30 PM. He will lay the foundation stone, initiate commencement of work and dedicate to the nation multiple development projects worth over 33,700 crore rupees. Mr Modi will will also address a public meeting. Multiple power generation and transmission projects will be undertaken to strengthen the grid and enhance power availability across Chhattisgarh. Special focus will be on development of multiple rail and road projects to improve connectivity, especially in the tribal and industrial regions of Chhattisgarh. In a major boost to education infrastructure in the region, Prime Minister will dedicate 130 PM SHRI Schools across 29 districts in Chhattisgarh. Realising the vision of Housing for all, Griha Pravesh of 3 lakh beneficiaries under the Pradhan Mantri Awas Yojana - Gramin (PMAY-G) will be held in Chhattisgarh.

**NAMO APP/0434**

**SHUKLA MP-II 30.03.2025**

**IPL**

In the IPL cricket, Gujarat Titans defeated Mumbai Indians by 36 runs at the Narendra Modi Stadium in Ahmedabad last night. Put into bat first, Gujarat Titans posted 196 for 8 in their stipulated 20 overs, with the help of Sai Sudharsan's 63 off 41 balls. For Mumbai, Hardik Pandya picked up two wickets.

In reply, Mumbai Indians could only score 160 for the loss of 6 wickets in 20 overs, with Suryakumar Yadav top-scoring with 48 off 28 balls. For Gujarat, Mohammed Siraj and Prasidh Krishna claimed two wickets each.

In today's fixtures, Delhi Capitals will face Sunrisers Hyderabad in Visakhapatnam at 3:30 PM, while Rajasthan Royals will take on Chennai Super Kings in Guwahati at 7:30 PM.

**CB/BAIG/NET/0448**

**SANJIO : NIR EP-I 29.03.2025**

**REV. EVE BIHAR AMIT SHAH**

**Union Home Minister and senior BJP leader Amit Shah reached Patna this evening. Mr. Shah is first holding a meeting with party leaders including Lok Sabha and Rajya Sabha MPs, MLAs, MLCs and other elected representatives.** After that the senior BJP leader will also hold a meeting with the State Core Committee of the BJP. BJP Bihar in-charge Vinod Tawde is also attending the meeting in which matters related to upcoming Bihar Assembly is likely to be discussed.

Tomorrow, Mr. Shah will also hold a meeting with NDA leaders including JD(U) President and Chief Minister Nitish Kumar at Patna. Mr. Shah will also attend the state level cooperative conclave at Patna being organised as a part of International Years Cooperatives. He will also dedicate and lay the foundation of various development programmes and projects worth over 800 crore rupees. It includes a Makhana processing centre, distribution of micro ATM, loan to Farmers Producers Organisation (FPO) and new storage godowns for food grains. More than 7000 representatives of the cooperative community will attend the function. After attending the cooperative conclave Mr. Shah will visit Gopalganj. He will address a public meeting at Police Line Ground in Gopalganj.

**<><>DHARMENDRA/PATNA/MAIL/2052 HRS**

**SANJIO EP-I 29.03.2025**

**RIJIJU-SKILL DEVELOPMENT**

Minister for Minority Affairs Kiren Rijiju today launched PM VIKAS skill development initiative in New Delhi. The Inititative aims to empower thousands of candidates for skill training and educational support. This program will be implemented by the Delhi Sikh Gurdwara Management Committee-DSGMC. Talking to the Media, Mr. Rijiju announced that thirty one thousand six hundred young individuals will participate in this initiative. He explained that the project aims to provide training in skills aligned with future demands, including AI, Data Science, 5G Telecommunications, AR-VR, Graphic Design, and Solar PV Installation. He emphasized that this initiative, with a budget of 100 crore rupees, will significantly contribute to the training and skill enhancement of the Sikh community's youth.

**BYTE- KIREN RIJIJU**

**https://x.com/ians_india/status/1905921282396577810**

**<><>AMAN/1942**

**SHUKLA MP-I 30.03.2025**

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani at 11 AM today. It will be the 120th episode of the monthly radio programme. The programme will be broadcast on the entire network of Akashvani and Doordarshan, the AIR News website, and the NewsOnAir mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, PMO, and the Information and Broadcasting Ministry. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**CB/PALLAVI/0343**

**SANJIO : PAWAN EP-I 29.03.2025**

**ADD CHHATTISGARH- MAOISTS KILLED**

Deputy Chief Minister and Home Minister of Chhattisgarh Vijay Sharma has said that one hundred and thirty-three Maoists have been killed in various encounters in the eighty-five days of this year.

**(S/B - DEPUTY CM VIJAY SHARMA - GNR MAIL)**

**<><><>**

**VIKALP SHUKLA/RAIPUR/MAIL/1904 HRS**

**SANJIO EP-I 29.03.2025**

**PREZ- FESTIVAL GREETINGS**

President Droupadi Murmu has extended her greetings to the people on the eve of Chaitra Sukladi, Ugadi, Gudi Padava, Cheti Chand, Navreh and Sajibu Cheiraoba.

In a message, the President said that these festivals, celebrated at the onset of spring season, symbolize the beginning of Indian New Year.

She said, these festivals showcase India's cultural diversity and promote social cohesion. She said, during these festivals, people celebrate the joy of new harvest and express their gratitude to nature. On the occasion, the President appealed to the people to strengthen the spirit of harmony and unity and work with renewed energy to take the nation to new heights.

**<><><> Anand/ 1719**

**SANJIO : PAWAN EP-I 29.03.2025**

**MODI VISIT - SRI LANKA**

The Sri Lankan govt and people are looking forward to India's Prime Minister Narendra Modi's visit to the island nation from the 4th to the 6th of April. Speaking at an event, Sri Lanka's Deputy Foreign Affairs Minister Arun Hemachandra said that Sri Lanka is eager to welcome the Indian Prime Minister. He said that India has made a lot of progress and reached a prominent spot at the global stage under the PM Modi's leadership and demonstrated what regional unity can achieve.

**<><><> DR. AHMED MUYEEN FAROOQI/COLOMBO/MAIL/1726 HRS**

**SANJIO EP I**
**29.3.25**

**IMD WEATHER (with Voice Cast)**

India Meteorological Department has forecast that the maximum temperature is likely to increase over northwest India by 4 to 6 degrees Celsius from tomorrow till 2nd April. There will be no significant change in maximum temperatures over east and peninsular India during next five days. Our correspondent has filed this report

**(VC ENG SUPARNA/HIN AMAN)**

***Met department has forecast heat wave conditions at isolated pockets of interior Gangetic West Bengal and Odisha tomorrow. It said there is an increased likelihood of heat illness symptoms in people who are either exposed to sun for a prolonged period or doing heavy work. There is a high health***

***concern for vulnerable people like infants, elderly, and people with chronic diseases. People have been advised to avoid heat exposure, keep cool and avoid dehydration. they have been advised to wear lightweight, cotton clothes and keep their head covered. Hot and humid weather conditions are very likely to prevail at isolated pockets in Assam, and Tripura till Monday. Meanwhile, hailstorm activity associated with thunderstorm is very likely over Madhya Pradesh, Maharashtra, North Interior Karnataka on the 1st and 2nd of April. Suparna Saikia, Akashvani News, Delhi.***

**<><>Suparna/1846 hrs**